## అంగన్‌వాడీ కేంద్రాలకు ఒంటిపూట బడులు

కలెక్టరేట్, మార్చి 16: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం నుంచి ఒంటి పూట బడులు ప్రారంభంకానున్నాయని జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు కమిషనర్ మహిళా శిశు సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 12.30గంటలలోపు పిల్లలకు వేడి భోజనాన్ని అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ప్రీ స్కూల్ యాక్టివిటీస్‌ను తప్పనిసరిగా జరిపించాలన్నారు. 12.30గంటల తర్వాత అంగన్‌వాడీ సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులను కూడా నిర్దేశించారు.

## 'పబ్లిక్ స్కూల్'లో ప్రవేశానికి ఎంపిక

కలెక్టరేట్, మార్చి 16: హైదరాబాద్‌లోని బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఒకటో తరగతిలో (ఇంగ్లిష్ మీడియం) ప్రవేశానికి జిల్లాకు కేటాయించిన ఒక సీటు కోసం అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ లాటరీ పద్ధతిన విద్యార్థిని ఎంపిక చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ తీశారు. డ్రాలో గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుమారి మెదచిన్మయి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే ముస్తాబాద్ మండలం చీకోడుకు చెందిన పల్లె శివాని, వేములవాడ రూరల్ మండలం వెంకటాంపల్లికి చెందిన ఆవునూరి తనూష్ వెయిటింగ్ లిస్టు ఉన్నట్లు వెల్లడించారు. ఇక్కడ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఏ వినోద్‌కుమార్, డీఈవో రమేశ్‌కుమార్ ఉన్నారు.

## రామన్నపేటలో కార్డెన్‌సెర్చ్

చందుర్తి, మార్చి 16: రామన్నపేటలో శనివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన నంబర్ ప్లేట్లు లేని 18ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రాచారి మాట్లాడుతూ, గ్రామాల్లో స్వీయరక్షణ కోసం సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గంజాయి, గుడుంబా విక్రయించినా, తయారు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు శ్రీకాంత్, అశోక్, పృథ్వీరాజ్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లో సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందుర్తి: అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# వెల్లువెత్తిన నిరసనలు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

- ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు
- మోదీ దిష్టిబొమ్మలు దహనం

సిరిసిల్ల టౌన్, మార్చి 16: ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసును ఉపసంహరించుకొని, వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి, మోదీకి వ్యతిరేకంగా నినదించారు. అనంతరం ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడారు. కోర్టు పరిధిలో కేసు ఉండగా, ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిందని ఆరోపించారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఒక్కటై కవితను అరెస్ట్ చేశారన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతియుత మార్గంలో రాష్ట్రాన్ని సాధించారని, అదే విధానంలో కవిత విడుదల కోసం పోరాటం చేస్తామన్నారు. ఇక్కడ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఎంపీపీలు పడిగెల మానస, పిల్లి రేణుక ఉన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న క్రమంలో అక్కడే ఉన్న సాయి అనే కార్యకర్తకు మంటలు అంటుకున్నాయి. గమనించిన నాయకులు వెంటనే అప్రమత్తమై మంటలు ఆర్పివేసి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు బాధితుడిని పరామర్శించారు.

### కక్ష సాధింపునకు దిగుతోంది..

వేములవాడ, మార్చి 16: మోదీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు దిగుతోందని వేములవాడ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు మోదీ తన ఆధీనంలో ఉన్న సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇక్కడ ఎంపీపీలు బండ మల్లేశంయాదవ్, చంద్రయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు రామ్మోహన్‌రావు, బండ నర్సయ్యయాదవ్, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, ఏశ తిరుపతి, బాల్‌రెడ్డి, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, సోమినేని బాలు, పోతు అనిల్‌కుమార్, ఎర్రవెల్లి మహేశ్, దుర్గెట్టి ప్రేమ్‌చారి, తుమ్మల దిలీప్, రాకేశ్, తదితరులు ఉన్నారు.

### కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

ముస్తాబాద్, మార్చి 16: రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని ఎంపీపీ జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కవిత అరెస్ట్ ఈడీ కుట్ర పూరిత చర్యగా అభివర్ణించారు. ఈడీని పావుగా వాడుకొంటూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీజేపీ ఎదురు చూస్తున్నదని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నాకు మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. ఇక్కడ నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు, శ్రీనివాస్‌రావు, రాజేశం, పరిధిపేట వెంకటేశ్, నారాయనోజి సతీశ్, మెంగని మనోహర్, శీలం స్వామి సంతోష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

### కవిత అరెస్ట్ రాజకీయ కుట్ర

వేములవాడ రూరల్, మార్చి 16: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ కచ్చితంగా రాజకీయ కుట్రేనని ఎన్నారై బీఆర్ఎస్ ఆస్ట్రియా శాఖ ఫౌండర్ ప్రెసిడెంట్ మేడిపల్లి వివేక్‌రెడ్డి ఆరోపించారు. కవిత అరెస్ట్ వెనక బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్ర ఉందని మండిపడ్డారు.

### జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లో రాస్తారోకో

సిరిసిల్ల రూరల్, మార్చి 16: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల ఎక్స్‌రోడ్‌లో సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై మోదీ దిష్టిబొమ్మతో బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజకీయంగా కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్‌ను ఎదుర్కొనలేక కాంగ్రెస్, బీజేపీలు కుట్రపన్నాయని ఆరోపించారు. ఇలాంటి బెదింపులు, కేసులకు భయపడబోమని స్పష్టం చేశారు. ఇక్కడ నాయకులు మాట్ల మధు, చెన్నమనేని వెంకట్రావు, భాస్కర్‌గౌడ్, పూసపల్లి సరస్వతి, ఎండీ తాజొద్దీన్, శ్యాగ దేవేందర్, సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, సతీశ్, అఫ్రోజ్ ఉన్నారు.

### అంబేద్కర్ చిత్రపటానికి వినతి

చందుర్తి, మార్చి 16: మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ అని తెలిపారు. ఇక్కడ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, వైస్ఎంపీపీ అబ్రహం, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, రమేశ్‌రావు, బత్తుల కమలాకర్, కరుణాకర్, మల్లిక్ ,లక్ష్మీనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీకి తగిన బుద్ధి చెబుదాం

బోయినపల్లి, మార్చి 16: ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుదామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మండ ల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు బైఠాయించి నిరసన తెలిపారు. బీజేపీ ప్రభు త్వం కావాలని ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిందని వారు ఆరోపించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, వైస్ఎంపీపీ నాగయ్య, నేతలు లచ్చిరెడ్డి, రవి, మల్లే శం, రమేశ్, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, శంకర్, ఉన్నారు.

*బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా అరెస్ట్ చేయడంపై పార్టీ శ్రేణులు భగ్గుమన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతోపాటు మండల కేంద్రాల్లో ధర్నాలు చేసి, బీజేపీకి వ్యతిరేకంగా నినదించారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేకే మోదీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు.*

*– రాజన్న సిరిసిల్ల, మార్చి 16 (నమస్తే తెలంగాణ)*

వేములవాడ: పట్టణంలోని తెలంగాణచౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి: అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు

## ప్రైవేట్ వస్త్ర తయారీ ఆర్డర్ల సాధనకు కృషి చేయాలి

- ప్రభుత్వం అవకాశాల మేరకే ఆర్డర్లు ఇస్తుంది
- పూర్తిగా సర్కారుమీదే ఆధారపడడం సరికాదు
- చేనేత జౌళి శాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి
- కార్మిక ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం
- సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ సందర్శన

కలెక్టరేట్: సమావేశంలో మాట్లాడుతున్న జౌళి శాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి

కలెక్టరేట్, మార్చి 16: 'సిరిసిల్లలోని చేనేత కార్మికులు, ఆసాములు ప్రైవేటు వస్త్ర పరిశ్రమకు సంబంధించిన ఆర్డర్ల సాధన దిశగా కృషి చేయాలి. అవసరమైతే మార్కెట్‌లో పోటీని తట్టుకునేందుకు కావాల్సిన నైపుణ్య శిక్షణ, ఇతర సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని చేనేత జౌళిశాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి సూచించారు. శనివారం నేత కార్మికుల సమస్యల పరిష్కారంపై సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి సంబంధిత కార్మిక సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిశ్రమల మనుగడకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. అదే సమయంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వంపై ఆధారపడడం మంచిది కాదని, ప్రైవేట్ రంగంలో అవకాశాలను అన్వేషించాలని తెలిపారు. ప్రభుత్వం ఉన్న అవకాశాల మేరకు మాత్రమే బట్ట తయారీ కోసం ఆర్డర్లు ఇస్తుందని చెప్పారు. త్వరలో సిరిసిల్లతోపాటు నారాయణపేట, చౌటుప్పల్ వంటి ప్రాంతాలలో సైతం చేనేత క్లస్టర్లు వస్తాయని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే పని కల్పించే అవకాశం ఉండదని, ప్రైవేట్ రంగంలో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. సూరత్‌లో వస్త్ర పరిశ్రమ పనితీరుపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకు రుణాలు ద్వారా కొత్త యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం తరపున సహకారాలు అందిస్తామని, అనవసరపు ధర్నాలు పోరాటాలు చేయవద్దని, మనం తయారు చేసే వస్త్రంలో మంచి నాణ్యత ఉంటే అధిక ఆర్డర్లు వస్తాయన్నారు. పాత బకాయిలను సైతం సెప్టెంబర్ నాటికి అందజేస్తామని చెప్పారు. అనంతరం సిరిసిల్ల చేనేత కార్మిక సంఘం నాయకులు వారి డిమాండ్లను తెలియజేస్తూ మెమోరాండం అందజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పీ గౌతమి, నేత కార్మికులు, ఆసాములు, నాయకులు పాల్గొన్నారు.

### మరిన్ని ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తాం

సిరిసిల్ల రూరల్, మార్చి 16: టెక్స్‌టైల్ పార్క్‌కు మరిన్ని ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తామని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి పేర్కొన్నారు. బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో శనివారం ఆమె యాజమానులతో సమావేశమయ్యారు. సమావేశంలో పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్, అంకారపు కిరణ్, ఏడీ అశోక్‌రావు, టెస్కో అధికారులు, యజమానులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోనరావుపేట మార్చి 16: గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా కల్పించారు. బావుసాయిపేట గ్రామానికి చెందిన బడ్డు బాబు మూడు నెలల క్రితం బహ్రెయిన్‌లో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును శనివారం అందజేసి, మాట్లాడారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా గల్ఫ్ బాధితులకు ఆర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్నారై విభాగం ఇంటర్నేషనల్ కన్వీనర్ మందభీమ్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాషా, ఎంపీటీసీ యాస్మిన్, నాయకుడు నందుగౌడ్ పాల్గొన్నారు.

### అవగాహన కల్పించాలి

కలెక్టరేట్, మార్చి 16: జిల్లాలో ఉన్న వయోజనులందరికీ న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో న్యూ ఇండియా లిటరసీపై సమీక్షించారు. సమావేశంలో జడ్పీసీఈవో ఉమారాణి, డీఈవో రమేశ్‌కుమార్, అడల్ట్ ఎడ్యుకేషన్ డీడీ జయశంకర్, డీపీవో వీరబుచ్చయ్య, డీఆర్డీవో శేషాద్రి, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

### ధైర్యంగా సమస్యలు చెప్పాలి

తెలంగాణ చౌక్, మార్చి16: మహిళలు, బాలికలు వేధింపులకు గురయితే ధైర్యంగా చెప్పాలని ఎస్సీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. యాంటీ డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు శనివారం బహుమతులు అందించారు. అనంతరం మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మహిళల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్‌శాఖ పని చేస్తున్నదన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ రఘుపతి, షీటీం ఎస్ఐ ప్రమీల ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు.
NTK-317415
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు

- జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- నోడల్ అధికారులతో సమావేశం

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి, పక్కన ఎస్పీ

కలెక్టరేట్, మార్చి 16: రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మనకు కేటాయించిన విధులను అలసత్వం వహించకుండా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ అందించాలని, బాధ్యతలు, చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్పించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, సీ-విజిల్, ఎంసీఎంసీ, మీడియా సెంటర్లతో కూడిన కంప్లిట్ ఎన్‌కోర్ ఐటీ సెల్‌ను పరిశీలించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు భీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీవో ఎల్ రమేశ్, ఎలక్షన్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

### సజావుగా జరిగేలా సహకరించాలి

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అధికారులను కోరారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి ఎన్నికల నిర్వహణపై ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ వచ్చిందన్నారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. జిల్లాలో తుది ఓటరు జాబితా ప్రకారం 4 లక్షల 70వేల 634మంది ఓటర్లు, 160 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతిఒక్కరూ జాబితాలో పేర్లు సరి చూసుకోవాలన్నారు. పేరు లేని వారు ఏప్రిల్ 15వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా గానీ సీ-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24గంటల కాల్‌సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి వాల్‌రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫొటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ, నగదు, లిక్కర్ సరఫరా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని తెలిపారు. ప్రతి రోజు తనిఖీల్లో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీపీఆర్వో వంగరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

గంభీరావుపేట, మార్చి 16: రైతులకు ఇబ్బందులు లేకుండా పంటపొలాల వద్దకు వెళ్లేందుకు సీసీ రోడ్డు మంజూరు కావడం అభినందనీయమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. గోరంటాల శివారున రూ.16లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరి శెట్టి లక్ష్మణ్, కొలుముల బాల్‌రెడ్డి, గంధ్యాడపు రాజు తదితరులు ఉన్నారు.

చందుర్తి, మార్చి 16: మండల కేంద్రంతోపాటు లింగంపేట, కట్టలింగంపేట, మూడపల్లి, గోస్కులపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు జడ్పీటీసీ నాగం కుమార్ శనివారం భూమి పూజ చేశారు. లింగంపేటలో ఎస్సీ భవనం, సీసీ రోడ్లు, కట్ట లింగంపేటలో పెద్దమ్మ ఆలయం వద్ద బోరుమోటర్, సీసీ రోడ్లు, మూడపల్లిలో సీసీ రోడ్లు, మహిళా సంఘ భవనం, గోస్కులపల్లిలో మున్నూరు కాపు కమ్యూనిటీ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇక్కడ సంటి దాసు, వట్టిమల్ల రవి, బాణాల రవీందర్ రెడ్డి, బండారి శేఖర్, రమేశ్ ఉన్నారు.

## భూకబ్జాదారులపై కేసు

ఎల్లారెడ్డిపేట, మార్చి 16: అటవీ భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు అల్మాస్‌పూర్ ఎఫ్ఎస్‌వో పద్మలత తెలిపారు. అల్మాస్‌పూర్ సెక్షన్ పరిధిలోని కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలో సుమారు ఎనిమిది గుంటల అటవీ భూమిని చదును చేస్తున్నారనే సమాచారంతో ఎగ్లాస్‌పూర్‌కు చెందిన గనగోని శ్రీనివాస్, గనగోని తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించాలి

రుద్రంగి, మార్చి 16: మండల పరిషత్ సాధారణ సర్వసభ సమావేశంలో చర్చించిన సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాలను శాఖల వారీగా వివరించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ దవాఖానకు స్థలం కేటాయించాలని, రేషన్‌షాప్‌లో ఐరిస్ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సూచించగా, ఉన్నతాధికారుల సహకారంతో ప్రభుత్వ స్థలాలు ఎంపిక చేస్తామని తహసీల్దార్ శ్రీలత సమాధానం చెప్పారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ఎంపీపీ పీసరి చిన్నభూమయ్య, మానాల పీఏసీఎస్ చెర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, ఎంపీడీవో నటరాజ్, తదితరులు ఉన్నారు.

## వడగండ్ల వాన.. దెబ్బ తిన్న పంటలు

వీర్నపల్లి: వన్‌పల్లిలో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి చేను

వీర్నపల్లి/ము